మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## నిరుద్యోగ యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు : కలెక్టర్

**మెదక్ అర్బన్, ఏప్రిల్8 ప్రభాతవార్త:** జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ అంతర్జాతీయ విభాగం (నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఇంటర్నేషనల్ వింగ్) (ఎన్‌డీఎస్‌సీ) ఇంటర్నేషనల్ కౌశల్ మహోత్సవ్ పేరిట నిరుద్యోగ యువతకు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం తెలిపారు. విదేశాలలో పని చేయడానికి, తమ కెరీర్‌ను మార్చుకోవాలనుకునే నైపుణ్యత గల అభ్యర్థుల కోసం ఎన్‌డీఎస్‌సీ ఆన్‌లైన్ ద్వారా ఇంటర్నేషనల్ జాబ్ ఫెయిర్‌ను నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ప్రైమ్ హెల్త్ కేర్ గ్రూప్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ హాస్పిటల్స్, ఎంసి డొనాల్డ్స్, ఎమిరేట్ ట్రాన్స్‌పోర్ట్స్, క్యాపిటల్ నర్స్, ప్రైయిమ్స్, ఖాన్ సాహెబ్, డీపీ వరల్డ్, వర్ధమాన్ గ్లోబల్ సర్వేసెస్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కలవని తెలిపారు. ఇట్టి ఉద్యోగాలకు ఐటీఐ, పాలిటెక్నిక్, ప్రొఫెషనల్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులు అర్హులని అన్నారు. విదేశాలలో పనిచేయాలనుకునే ఆసక్తి గల అభ్యర్థులు, తమ కెరీర్‌ను మార్చుకోవాలనుకునే నిరుద్యోగ యువత ఈ నెల 9 లోగా కౌశల్‌మహోత్సవ్.ఎన్‌ఎస్‌డీసీ డిజిటల్/ఇంటర్నేషనల్/క్యాండిడేట్ వెబ్‌సైట్ నందు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మినీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ : అదనపు కలెక్టర్

**మెదక్ అర్బన్, ఏప్రిల్8 ప్రభాతవార్త:** మెదక్, కౌడిపల్లిలోని మినీ గురుకులాల్లో గల వివిధ తరగతుల్లో ఖాళీల భార్తీకి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించినట్లుఅదనపు కలెక్టర్ రమేష్, రీజనల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్‌లు శనివారం తెలిపారు. మెదక్‌లోని మినీ గురుకులంలో 1వ తరగతిలో 30 సీట్లతో పాటు, 2వ తరగతిలో 2 సీట్లకు, 3వ తరగతిలో 1 సీటుతో పాటు కౌడిపల్లిలో 1వ తరగతిలో 30, 2వ తరగతిలో 17, 3వ తరగతిలో 10, 4వ తరగతిలో 3 బ్యాక్‌లాగ్ ఖాళీల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని వెల్లడించారు. ఆయా పాఠశాలల్లో చేరేందుకు మెదక్, కౌడిపల్లి మండలాలకు చెందిన పీవీజీటీ, గిరిజన బాలికలకు మాత్రమే అవకాశం ఉందన్నారు. 5 సంవత్సరాల వయస్సు పూర్తి చేసుకున్న బాలికలు వచ్చే నెల 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 10వ తేదీన జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో లాటరీ పద్ధతిన విద్యార్థినిలను ఎంపిక చేస్తామన్నారు. తల్లిదండ్రులు ఆధాయ ధృవీకరణ పత్రంతో పాటు బర్త్ సర్టిఫికెట్, కులం, ఆదాయం, తెల్ల రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జత చేసి గెజిటెడ్ అధికారి ధృవీకరణతో మెదక్, కౌడిపల్లి మినీ గురుకులంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు పొన్నం ప్రభాకర్

## ఆలయ అభివృద్ధిని మరిచిన బీఆర్ఎస్ సర్కారు

### మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**బెజ్జంకి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** గడిచిన కాలంలో మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌లు ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీని మరిచి కాలం గడపుతున్నారని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్, మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణలు అన్నారు. శనివారం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడారు. రూ.15 కోట్లతో అలయ అభివృద్ధి చేస్తామని డిజిటల్ మ్యాప్‌లను ప్రదర్శించి ప్రజలను పక్కదొవ పట్టించారే తప్ప చేసిందేమిలేదన్నారు. బెజ్జంకి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీ తర్వాతనే యాదగిరిగుట్ట అలయాన్ని అభివృద్ధి చేయడం ప్రారంభి ంచారని యాదగిరిగుట్టలో 5 శాతం వంతైనా బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయలన్నారు. మతం పేరుతో విద్వేశాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని దేవాలయాలను బిజెపి అభివృద్ధి చేసిందో తెలుపాలన్నారు. కరీంనగర్ ఎంపిగా గెలిచిన బండి సంజయ్ మంజూరు చేసిన నిధులెన్ని ఉన్నాయో నిరూపించాలని.. అభివృద్ధిపై ప్రశ్నించని బండి సంజయ్‌కి రాష్ట్రంలో పర్యటించే హక్కులేదన్నారు. అనంతరం యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అర్టీఐ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైనా శానగొండ శ్రావణ్‌ను శాలువతో సత్కరించారు. సమావేశంలో పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, పులి కృష్ణ, చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్, పర్శరాం,శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వరావు,రవి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో కేంద్ర సహాయ మంత్రి ప్రత్యేక పూజలు



కేతకి ఆలయంలో కేంద్ర సహాయమంత్రి భగవత్‌కూభను సన్మానిస్తున్న దృశ్యం

**ఝరాసంగం/న్యాల్‌కల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** కేంద్ర సహాయ మంత్రి భగవత్ కూభ తన కుటుంబ సభ్యులతో దైవదర్శనాలు చేసుకున్నారు. న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ సిద్దివినాయక, మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమే శ్వర ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఆయా ఆలయాలకు కేంద్ర సహాయ మంత్రి చేరుకోగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వగతం పలికారు. కేతకి ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పాదప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చకులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హద్నూర్, ఝరాసంగం ఎస్ఐలు వినయ్‌కుమార్, రాజేందర్‌రెడ్డిలు తగు బందోబస్తును ఏర్పాటు చేశారు. సిద్ధివినాయక ఆలయంలో ఆలయ అర్చకులు మోహన్‌రావు, ప్రకాశ్, వినోద్, వెంకటేశం, సాయి జ్యోషిలు ఉండగాద శ్రీ కేతకి ఆలయంలో ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేశం, ఆలయ కమిటి సభ్యులు నాగన్న, ముదిరాజన బక్కయ్య, ఆలయ అర్చకులు, కేతకి ఆలయ జూనియర్ అసిస్టెంట్ శివకుమార్‌లు కేంద్ర సహాయ మంత్రి దంపతులను ఆలయ మర్యాదలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## రాష్ట్ర ప్రజలను మోసం చేసిన పిఎం మోడీ

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్



నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులు

**హుస్నాబాద్,ఏప్రిల్8,ప్రభాతవార్త :** ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను ప్రధాని మోడీ మోసం చేశారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ మండిపడ్డారు.శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోడీ హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు,నల్ల జెండాలతో తమ పార్టీ నాయకులతో కలసి నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలో హామీలను నెరవేర్చని మోడీ తెలంగాణకు రావద్దంటూ నినాదాలు చేశారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా దేశ వ్యాప్తంగా బిజెపి సర్కార్ నిత్యవసర వస్తూల ధరలు,వంట గ్యాస్,పెట్రోల్ ,డీజిల్ ధరలు పెంచుతూ పేద,మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. పార్టీ నాయకులు అయిలేని సంజీవరెడ్డి,కొమురయ్య, ఎగ్గోజు సుదర్శనచారి, పద్మ,జనగాం రాజ్‌కుమార్,బాలయ్య పాల్గొన్నారు.

**అక్కన్నపేటలో..** రాష్ట్రంలో విభజన హామీలు అమలు చేయకుండా అబద్దాలు చెప్పిన ప్రధానమంత్రి మోడీ హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ సిపిఐ పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు కొమ్ముల భాస్కర్ ఆధ్వర్యంలో మోడీ గో బ్యాక్ అంటూ నల్లబ్యాడ్జీలు, ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. గౌరవెల్లి మాజీ సర్పంచ్, కందుకూరి కనకయ్య,పర్శరాములు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** లక్ష్మీ నరసింహ స్వామి బ్రహోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవం శనివారం కన్నుల పండువగా సాగింది. స్వామి వారి రథాన్ని అందంగా పూలతో ముస్తాబు చేసి ఉత్సవ విగ్రహాలను గుట్ట చుట్టూ తిప్పుతూ భక్తులకు దర్శనం కలిగించారు. వందల సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న నాయకులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం సందర్భంగా స్వామి వారిని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్, పీఎసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్‌రావు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అలయ కమిటీ అధ్వర్యంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, మాజీ ఎమ్మెల్యే మోహన్, శరత్‌రావులకు స్వామి వారి చిప్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, సర్పంచ్ మంజుల, బీఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు. అలాగే సిద్ధిపేట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ స్వామి వారి ని దర్శించుకున్నారు. అలయ కమిటీ చైర్మన్ బండారి రాములుగౌడ్ స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్ఐ ప్రవీణ్‌రాజ్‌కు సూచించారు.

## అమరవీరుల స్థూపాన్ని తాకే నైతిక హక్కు బండి సంజయ్‌కి లేదు

### బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంపత్‌రెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** కరీంనగర్ ఎంపి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ జిల్లా కేంద్రంలోని రంగధాంపల్లి అమరవీరుల స్థూపాన్ని వేదిక చేసుకొని పనికి మాలిన రాజకీయాలు అర్థం పర్థం లేని అరోపణలు, విమర్శలు చేస్తున్నారని..అయన చేసే పనులకు అమరవీరుల అత్మగోసిస్తుందని బిఅర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అయన శనివారం విలేకరులతో మాట్లాడారు. బండి సంజయ్‌కి అమరవీరుల స్థూపాన్ని తాకే కనీస నైతిక హక్కు లేదన్నారు. స్వార్థ రాజకీయాల కోసం అయన అమరవీరుల స్థూపాన్ని వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. బిఅర్ఎస్ సర్కార్‌ను బదనం చేయడమే సంజయ్ పనిగా పెట్టుకున్నారని సమయం వచ్చినప్పుడు ప్రజాక్షే త్రంలో గుణపాఠం తప్పదన్నారు. టెన్త్ పేపర్ లేకేజీలో ప్రధాన సూత్రదారి బండి సంజయ్‌నని అరోపించారు. కరీంనగర్ ఎంపిగా సంజయ్ అయన పార్లమెంటు నియోజకవర్గంలో ఎంత మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించారో తెలిపిన తర్వాతే నిరుద్యోగ మార్చ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరలు కానీ ప్రాణాలకు తెగించి పోరాటం చేసిన ఉద్యమ నాయకులపై మాట్లాడే అర్హత సంజయ్‌కి లేదన్నారు. తమం పేరుతో యువతను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గుడుపుతుంది బిజెపి కాదా అని ప్రశ్నించారు. సిఎం కెసిఅర్, మంత్రులు కెటిఅర్, హరీష్‌రావులను విమర్శించే కనీస నైతిక హక్కు బండి సంజయ్‌కి లేదన్నారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైనప్పటీ నుంచి ప్రత్యేక తెలంగాణ సాధించే వరకు మంత్రి హరీష్‌రావు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత వచ్చిన బిఅర్ఎస్ ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తూ పేదల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధితో పాటు సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి అయన చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. మంత్రి హరీష్‌రావుపై లేదా ప్రభుత్వంపై అవాకులు చేవాకులు పేల్చితే బిఅర్ఎస్ నాయకులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మంత్రి హరీష్‌రావు బిఅర్ఎస్ పార్టీలో ఉంటారని తెలిపారు. సమావేశంలో పార్టీ నాయకులు లోక లక్ష్మీరాజం, బూర మల్లేశం, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.



పోస్టుకార్డులు రాస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కేంద్ర సర్కార్

### రాహుల్‌గాంధీపై అనర్హత వేటు దుర్మార్గం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రధాని మోడీ ఎన్నికల సమయంలో పేదల బ్యాంకు ఖాతాలో వేస్తానన్న రూ.15 లక్షలు ఏమయ్యాయని..యేడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఎటుపోయాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి. ఇమామ్(అత్తు), నాయిని నర్సింహ్మారెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ముద్దం లక్ష్మి, సతీష్‌లు ప్రశ్నించారు. సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద పోస్ట్ కార్డు ఉద్యమంలో భాగంగా ప్రధాని మోడీకి లేఖలు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ అదాని, అంబానీల కొమ్ముకాస్తూ పేదలకు తీరని మోసం చేస్తున్నారని అరోపించారు. అదాని, అంబానీల కొమ్ముకాస్తున్న ప్రధాని మోడీని రాహుల్‌గాంధీ పార్లమెంటులో నిలదీస్తే కుట్రలు పన్ని అయనపై అనర్హత వేటు వేశారని మండిపడ్డారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం సిగ్గుచేటన్నారు. రాహుల్‌గాంధీకి ప్రతి ఒక్కరూ అండగా నిలువడానికి ముందుకువస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షణ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తప్పెల శంకర్, బర్మ రామచంద్రం, మిట్టపల్లి గణేష్, బిక్షపతి, రాములు, గయాజుద్దీన్, ఫయాజుద్దీన్, నరసవ్వ, రజిని, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారు

### మదన్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

**కొల్చారం, ఏప్రిల్8 ప్రభాతవార్త:** కుల, మత, వర్గ విభేధాలు లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు అన్నారు. శనివారం కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో దళిత యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మా రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామ పొలిమేర నుండి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలకు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం లభించింది. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సమా వేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, ఉస్మాని యా హాస్పిటల్ వైద్యులు ఆనంద్‌లు అంబేద్కర్‌ను కొనియా డుతూ మాట్లాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్ గొప్ప మహానీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉమా శ్రీకాంత్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్త, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సూరెగారి నరేందర్‌రెడ్డి, పుర్రె ప్రభాకర్, ఆకుల పెంటయ్య, కాపు ప్రశాంత్‌తేజ, బొందుగుల నాగరాజు, సొసైటీ చైర్మన్ చిన్నారపు ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు చిట్యాల యాదయ్య, గజిని వెంకట్‌గౌడ్, సంతు, మాజీ స్పంచి అక్కమ్మగారి శ్రీధర్‌గౌడ్, మాణయ్య, దళిత సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయం అధ్యక్షునిగా ఎర్రం శ్రీనివాస్

**గజ్వేల్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం ఎన్నికల్లో గజ్వేల్ పట్టణానికి చెందిన ఎర్రం శ్రీనివాస్‌గుప్త అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షునిగా లగిశెట్టి దుర్గం, ప్రధాన కార్యదర్శిగా బచ్చు రవీందర్, సంయుక్త కార్యదర్శిగా పొడిశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా నారాయణరెడ్డిలు వారి సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు. గత వారం రోజులుగా సాధారణ ఎన్నికలను తలదన్నే రీతిలో అభ్యర్థులు తమ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించగా శనివారం ఉదయం 9 గంటలకు అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఓటింగ్ ఏర్పాటు చేశారు. అయ్యప్ప దేవాలయంలో శాశ్వత సభ్యులు సుమారు 248 మంది ఉండగా 231 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అయ్యప్పస్వామి దేవాలయం ఎన్నికలు నిర్వహించారు.ఎన్నికల నిర్వాహకులుగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, లింగోజి, గోవర్ధన్‌గుప్త, శ్రీనివాస్, అమరేందర్, కళ్యాణ్‌లు వ్యహరించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గాప్రసాద్, ఆలయ కమిటీ డైరెక్టర్లు గోలి సంతోష్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

## కానుకుంట రోడ్డుకు మోక్షం

- ప్రభుత్వం కేటాయించిన నిధులు రూ. కోటి 70 లక్షలు
- జీవీఆర్ సహకారంతో రూ. ఏడు కోట్ల 50 లక్షలు
- డబుల్ రోడ్డుకు శరవేగంగా పనులు.. హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



కానుకుంట రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి (ఫైల్)

**గుమ్మడిదల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలంలో కానుకుంట రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి నోచుకోక వాహనదారులకు, ప్రయాణీకులకు చాలా ఇబ్బందుల గురిచేసింది. ఎన్ని ప్రభుత్వాలు వచ్చి పోయిన ఏనాడు కూడా కనీసం కానుకుంట రోడ్డు వైపు చూసిన పాపాన పోలేదు. నాయకులు నిత్యం అనేక వాహనాలు, కార్మికులు రెండు నియోజకవర్గాలు, జిల్లాల సరిహద్దు ఆనుకుని ఉన్న కానుకుంట రోడ్డు నిర్మాణం జరగకుండా అస్తవ్యస్తంగా తయారైంది. ఈ రోడ్డు గుండా ప్రయాణం అనేక ప్రమాదాలకు గురైన సంఘటనలున్నాయి. జాతీయ రహదారికి అనుకుని ఉన్న ఈ లింకు రోడ్డు గుంతల మయమై మండల కేంద్రానికి అనేక గ్రామాలకు మార్గం అయింది.

### ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం

సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల నుండి కానుకుంట, నూతనకల్ వరకు ఒక్క వరస రోడ్డు అభివృద్ధికి నోచుకోక ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి నిర్మాణం పనులు కేంద్రం నిధులు మంజూరు చేయాల్సి ఉంది. కొంత కాలంగా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం కానుకుంట రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణీకులకు చాలా ఇబ్బందికరంగా మారింది.

### రెండు వరుసల రోడ్డుకు లభించిన మోక్షం.. శరవేగంగా పనులు

ఎన్నో ఏళ్లుగా ఉన్న కానుకుంట రోడ్డు సమస్యను పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టి సారించి ప్రభుత్వం నుంచి సుమారు కోటి 70 లక్షల రూపాయల నిధులు కేటాయింపులతో జాతీయ రహదారికి ఆనుకొని లింక్‌రోడ్డుగా ఉన్న గుమ్మడిదల-మేడ్చల్ రోడ్డు రెండు వరుసల పనులను ప్రారంభించారు. సుమారు 15 నుంచి 20 కిలో మీటర్ల మేర దూరం ప్రయాణికులకు తగ్గనుంది.



శరవేగంగా కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనులు

### ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కృషి అమోఘం

#### కుమార్‌గౌడ్ జడ్పీటిసి గుమ్మడిదల

గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా జాతీయ రహదారికి వెళ్లే రోడ్డును డబుల్‌గా మార్చడానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి కేంద్ర ప్రభుత్వానికి పలుమార్లు విన్నపాలు పంపారు. స్పందించకపోవడంతో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ ద్వారా 7 కోట్ల 50 లక్షలు వేచించి డబుల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారని అన్నారు. ఎమ్మెల్యేకు గుమ్మడిదల మండల ప్రజల మీద ఉన్న ప్రేమ అభిమానాలు ఎంతగానో ఉందో స్పష్టంగా కనబడుతుందన్నారు.

### అన్ని గ్రామాలకు సమానంగా వనరులను కేటాయిస్తున్న ఎమ్మెల్యే

#### సద్ది ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి , ఎంపిపి గుమ్మడిదల

పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నియో జకవర్గంలోని ప్రతి చిన్న పెద్ద గ్రామపంచాయతీలను సమానంగా చూస్తూ కావాల్సిన వనరులను ఏదో రకంగా సమకూరుస్తూ అభివృద్ధి పరచడం హర్షించదగ్గ విషయమన్నారు. రెండు వరుసల రోడ్డు నిర్మాణం కోసం సహకరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి, జీవిఆర్ ఎంటర్ప్రైజెస్‌కు అభినందనలు తెలిపారు.

### ప్రజల ఇబ్బందులను పరిష్కరించిన ఎమ్మెల్యే

#### - చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి బిఆర్ఎస్ జిల్లా నాయకులు

గుమ్మడిదల మండల పరిధిలోని సుమారు ఆరు గ్రామాల పంచాయతీల ప్రజలు ప్రయాణం కోసం బాధపడుతున్న విషయం గ్రహించి ఎన్నో ఏళ్లుగా కలలుగన్న ఈ రహదారి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టి సారించి సొంత నిధులను కేటాయించి రెండు వరుసల రోడ్డు శంకుస్థాపన చేసి శరవేగంగా పనులు ప్రారంభించడం త్వరలో వాహనదారులకు, ప్రయాణీకులకు కష్టాలు తీరనున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

# ఆత్మీయ సమ్మేళనలు ఉధృతంగా నిర్వహించాలి

-కెసిఆర్ పాలనను ప్రచారం చేయా!
-పడకల్ గేట్ దగ్గర విలేకరులతో
అనితారెడ్డి,ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఏప్రిల్8,ప్రభాతవార్త :**
కెసిఆర్ ప్రవేశపెట్టిన పలు పథకాలు అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనితారెడ్డి ,కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.శనివారం రంగారెడ్డి జిల్లా పరిధిలోని తలకొండపల్లి మండలంలోని దేవునిపడకల్ గేట్ సమిపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తీగల అనితారెడ్డి మాట్లాడారు....దేశంలో ఎవ్వరు చేయని పథకాలు కెసిఆర్ అమలు జరుపుతున్నారని,ప్రపంచ దేశాల అధినేతలు సైతం తెలంగాణ వైపు కన్నెత్తి చూసే విధంగా కెసిఆర్ పాలన అందిస్తున్నారు.రంగారెడ్డి జిల్లా పరిషత్ నిధల నుంచి 2.5 కోట్లు పలు అభివృద్ధి పనులకు మంజూరీ చేశానని ,ముఖ్యంగా పాఠశాలలోని విద్యార్థుల మరుగుదొడ్ల నిర్మించేందుకు అధిక నిధులు కేటాయించామన్నారు.కెసిఆర్ ప్రవేశ పెట్టిన కిట్టు వేల మంది పేద ప్రజలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. ముఖ్యంగా వైద్యరంగంలో అనేక మార్పులతో కెసిఆర్ పాలన సాగుతుందని ,కంటి వెలుగుతో లక్షాలది మంది కంటి చూపు కొల్పోకుండా ఆదుకున్నారు. ఇవన్ని పథకాలు ప్రజలకు తెలిపేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మెళానాలు ఉధృతంగా నిర్వహించి జయప్రదం చేయాలన్నారు.అంతకు ముందుకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...కెసిఆర్ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రతి ఇంటికి పథకాలు లబ్ధి చేకురుతున్నందున


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిచైర్పర్సన్ తీగల అతితారెడ్డి,ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

అందరు కెసిఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు.ఈ రాష్ట్రంలో ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతంగా సాగుతున్నాయని తలకొండపల్లి మండలంలో 5వేల మందితో ఈ నెల 12న వెల్జాల్ కేంద్రాంగా ఈ నెల 22న 5వేల మందితో మండలంలో రెండు చోట్ల సమ్మేళనాలు నిర్వహించాలన్నారు. అందుకు ప్రతి గ్రామంలోని అన్ని విభాగాల నాయకులు,కార్యకర్తలు హాజరైయ్యేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు.తలకొండపల్లి మండలంలో 4 రోడ్లు నూతనంగా బిటి రోడ్ల నిర్మాణానికి 6.90 కోట్ల నిధులు మంజూరీ అయినట్లు ఆయన తెలిపారు.బీటి రోడ్లు మరమ్మత్తుల కోసం తలకొండపల్లి నుంచి రాలిచెడు వరకు 2 కోట్లు,గట్టుఇప్పలపల్లి నుంచి జూలపల్లి వరకు 3 కోట్లు చీపునుంతల రోడ్డు నుండి గ్రామం వరకు 60 లక్షలు, విరాయిపల్లి నుంచి బాలజీ నగర్ తండా వరకు 2.80 కోట్లు చొప్పున బిటి రెన్యువల్ నిదులు మంజూరు అయ్యినట్లు ఆయన తెలిపారు.చుక్కపూర్ కేంద్రంగా తలకొండపల్లి ,చూక్కాపూర్, ఖానాపూర్, వెంకట్రావుపేట్, జంగారెడ్డిపల్లి,పకకల్,లింగరావుపల్లి దేవునిపడకల్,వెంకటాపూర్ తండా,హర్యానాయక్ తండా,చీపునుంతల ,తుమ్మలకుంట తండా,చెన్నారం,పడమటీ తండా,పాతకొటతండా ప్రజలతో 12న నిర్వహించే సమ్మేళానానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పిచైర్పర్సన్ తీగత అనితారెడ్డి,ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్,జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,రైతు కమిటీ మాజీ అధ్యక్షుడు దశరథ నాయక్, అధ్యక్షుడు నరసింహ,సర్పంచ్లు వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి,జోలం జయమ్మ వెంకటయ్య,ధరణిశివశంకర్ రెడ్డి,స్వప్న భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,చెవిటీ రమేష్,లక్ష్మీకిషన్ నాయక్,గడ్డమిది తండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్, ఎంపిటిసి సుధాకర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు తిరుపతి, సజ్జుపాష, మల్లేష్, సత్యనారాయణ,వెంకటేష్,స్వామి,నరోత్తం రెడ్డి,బాలకుమార్,వెంకటయ్య,కృష్ణయ్య,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ హెచ్చరికతో దిక్కుతోచని స్థితిలో బీఆర్ఎస్ నాయకులు

-బిజెపి ఓబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి పాశం శ్రీధర్

**శంషాబాద్ ఏప్రిల్8,ప్రభాతవార్త :**
ప్రధాని నరేంద్రమోడీ తన ప్రసంగంలో అవినీతిపరులను కుటంబ పాలనపై హెచ్చరికలు చేయడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల గుండెల్లో దడ పుట్టిందని బిజెపి ఓబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి వికారాబాద్ జిల్లా ఇన్చార్జీ పాశం శ్రీధర్ పేర్కొన్నారు.శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి పెరిగిపోయిందని ముఖ్యంగా కెసిఆర్ కుటంబం రాష్ట్ర సంపాదనంత దోచుకుంటుందని వారి భావితం పడతామని హెచ్చరించడంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దిక్కుతోచని స్థితిలో మోడీపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు.వారి అవినీతి బాగోతం ఎక్కడ బయటపడుతుందోనని గుండెలు పగిలేలా బాధపడుతున్నారని పాశం శ్రీధర్ తెలిపారు.ఢిలీ లిక్కర్ కేసులో ప్రదాన నిందితులను అరెస్టు చేస్తారని ఆందోళనతోనే తెలంగాణ బిజెపి చీఫ్ బండి సంజయ్పై అక్రమ కేసు లు బనాయించి అరెస్టు చేశారని అయినప్పటికి న్యాయస్థానం ద్వారా న్యా యం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అధికార దుర్వినియోగాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు ఓటు హక్కుతో వారి మూలాలను సేకరించి వేస్తారని సూచించారు.అవినీతి పరులకు గుణపాఠం చెప్పి కుటంబ పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు.

## మధురానగర్లో లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం



**శంషాబాద్ ఏప్రిల్8,ప్రభాతవార్త :**
మధురానగర్ కాలనీలో లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు.కాలనీకి చెందన జయమ్మ జనార్ధన్ దంపతులు ప్రతి ఏటా ఆనవాయితీగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు చేవెళ్ల కవిత ,మున్సిపల్ బీఆర్ఎస్ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చెవెళ్ల ప్రసాద్,సతీష్ నాయర్ గురుస్వామి,బాబు గురుస్వామి,కాలనీ సంక్షెమ సంఘం సభ్యులు జల్లిపల్లి శ్రీనివాస్,శ్రీశైలం,వీరేశం,సుభాష్,గోవర్ధన్ రెడ్డి,గూడెం గోపాల్,రవీందర్ లక్ష్మారెడ్డి,పరందాములు, నర్సింలు,రాములు,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు.

## స్విమ్మింగ్ పూల్,చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

-బాధితునికి రెండు లక్షల బీమా చెక్కు అందజేత



**చౌడపూర్ ఏప్రిల్8,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన ఎస్.మహేష్ నూతనంగా నిర్మించిన స్విమ్మింగ్ పూల్ను ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రారంభించారు.మందిపల్ గ్రామ సర్పంచ్ ప్రమీల చంద్రశేఖర్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం,అంబలికేంద్రాన్ని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రారంభించారు.అదే గ్రామానికి చెందిన భీమయ్య రెస్టారెంట్ను ప్రారంభించారు.అనంతరం మండల పరిధిలోని వితలాపూర్ గ్రామంలో కరెంట్ షాక్తో మరణించిన సున్నాల అంజయ్యకు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చేతుల మీదుగా అంజయ్య భార్యకు రెండు లక్షల బీమా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,రామ్ రెడ్డి,సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజ్,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు రాజు,నర్సింలు, జుబేర్,సర్పంచ్లు మల్లేష్ పాండురంగయ్య, రాజు,లక్ష్మణ్,శివ కుమార్,సీనియన్ నాయకులు శివుడు,నరసింహులు, యాదయ్య, కృష్ణయ్య,యువ నాయకులు,రాజశేఖర్,శ్రీకాంత్ రెడ్డి,భీమయ్య, రాజు,లక్ష్మయ్య,కృష్ణయ్య,రమేష్ నాయకులు పాల్గొన్నారు.

# వాగ్దానాల వరకే పరిమితమైన కెసిఆర్ హామీలు

- వైఎస్సార్టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం
- ఎన్నో అవస్థలు పడుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు
- టీ-సేవ్లో భాగంగా భారీగా కాగడాల ప్రదర్శన చేసిన వైఎస్సార్టీపీ నాయకులు

**షాద్నగర్, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో గత రెండు పర్యాయాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చే హామీలు వాగ్దానాల వరకే పరిమితమవుతున్నాయని, వాటి వల్ల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఏం ఉపయోగం లేకుండాపోయిందని వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం అన్నారు. వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ పిలుపు మేరకు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో టీ-సేవ్లో భాగంగా శుక్రవారం రాత్రి షాద్నగర్ పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ నుంచి షాద్నగర్ ముఖ్యకూడలీ వరకు భారీ కాగడాల ప్రదర్శన చేశారు. మొదటగా ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీగా షాద్నగర్ పట్టణ ముఖ్యకూడలీలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తరలి వెళ్లారు. చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టి-సేవ్లో భాగంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ నియోకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ఎంతో మంది నిరుద్యోగులు నేడు రోడ్డున పడుతున్నారని, రాష్ట్రంలో గడిచిన 9 ఏళ్ల కాలంలో బీశ్వాస్ కమిటీ ప్రకారం 1.91లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ నియామకాల్లో సగం కూడ పూర్తి చేయలేకపోయిందని ఆయన ఆరోపించారు. అదేవిధంగా పేపర్ లీకేజీలతో నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత



కాగడాలను ప్రదర్శిస్తున్న వైఎస్సార్ టీపీ పార్టీ నాయకులు

కరువైందని, టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే ప్రక్షాళన చేసి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ ఎస్సీ, ఎస్టీ, మైపార్టీ కార్పోరేషన్ల ద్వార అర్హులైన వారికి లోన్లు అందజేయాలన్నారు. నిరుద్యోగులకు అందిస్తామన్న నిరుద్యోగ బృతి వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే చూస్తు ఊరుకోమని రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ నియంత పాలనను ప్రజలు తీరస్కారించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ యువజన విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శీలం శ్రీను, కొత్తూరు, నందిగామ, కొందుర్గు, చౌదరిగూడ, కేశంపేట మండలాల పార్టీ అధ్యక్షులు ఈదులపల్లి నర్సింహ్మా, డేవిడ్ రాజు, నర్సింహ, షరీఫ్, పార్టీ నాయకులు రహమత్, మోయిన్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి దేవాలయ బ్రహోత్సవాలను విజయవంతం చేయండి: చైర్మన్


పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి ఆలయ బ్రహోత్సవాల ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్కేసర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**
వచ్చే నెల 1 వ తేది నుండి నిర్వహించే శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట్లోని శ్రీ భూనీళా సమేత రంగనాథ స్వామి ఆలయ బ్రహోత్సవాలు వచ్చే నెల 1 వ తేది నుండి 5 వ తేది వరకు జరుగనున్నాయి. బ్రహోత్సవాల ఏర్పాట్లపై సన్నహాక సమావేశం శనివారం ఆలయ ప్రాంగణంలో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ ఆలయ బ్రహోత్సవాలకు మున్సిపల్ తరపున తాగునీరు, పార్కింగ్, క్యూలైన్ల ఏర్పాటుకు బారికేడ్ల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఆలయ కమిటీతో పాటు ఆలయ ఈవో అన్ని విభాగాలను సమన్వయం చేసి ఉత్సవాలు విజయవంతం చేసే బాధ్యత చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్తో పాటు ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, నాయకులు నర్రీ కాశయ్య, పి. రాజేశ్ గౌడ్, పి. పద్మరావు, చంద్రయ్య, సగ్గురవి, వెంకటస్వామి, లక్ష్మణ్ నాయక్, మెట్టు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు తరలివెళ్లిన బిజెపి నేతలు


సభకు తరలివెళ్లిన గుండ్లపోచంపల్లి బిజెపి నాయకులు

**మేడ్చల్, ఏప్రిల్ 8. ప్రభాతవార్త :**
నగరంలో ప్రధానమంత్రి సభకు గుండ్లపోచంపల్లి మున్సిపల్ బిజెపి నేతలుశనివారం తరలివెళ్లారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు వాహనాల్లో నాయకులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ అమరం సరస్వతి మోహన్రెడ్డి, నాయకులు అశోక్, రవీందర్గౌడ్, కిషన్, శివరాజ్, అభిలాష్, నరేందర్, రాజు, సురేష్, అరుణ్, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి అంత్యక్రియలకు పదివేల ఆర్థిక సహాయం

**ఘట్కేసర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రెములలో మెట్టు గంగమ్మ అనారోగ్యంతో చనిపోవడంతో అంత్యక్రియల నిమిత్తం గ్రామ సర్పంచ్ వి. వెంకటేశ్ గౌడ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్తో పాటు ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు దయ్యాల ఆంజనేయులు, నాయకులు నగేశ్ పాల్గొన్నారు.

# మేడ్చల్లో ప్రారంభమైన ఎంఎంటిఎస్ రైలు

-ప్రధాని చేతుల మీదుగా సికింద్రాబాద్ నుంచి ప్రారంభం
-స్టేషన్ నుంచి ప్రయాణికులతో పయనమైన రైలు


మేడ్చల్ మండలంలోని గౌడవెల్లిలో రైలుకు స్వాగతం పలికిన సర్పంచ్ సురేందర్ ముదిరాజ్

**మేడ్చల్, ఏప్రిల్ 8. ప్రభాతవార్త :**
మేడ్చల్ నుంచి శనివారరం ఎంఎంటీఎస్ రైలు ప్రారంభమైంది. నగరంలోని సికింద్రాబాద్లో ప్రధానమంత్రి వివిద అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా మేడ్చల్ నుంచి ఈ ఎంఎంటీఎస్ రైలును ప్రారంభించారు. అందుకు గాను మేడ్చల్ రైల్వే స్టేషన్లో బారీ స్క్రీన్ను ఏర్పాటు నేరుగా ప్రారంభించే విదంగా వాతావరణాన్ని రూపొందించారు. ఆన్లైన్లో ప్రారంభించిన ప్రధానమంత్రి కార్యక్రమాలను స్క్రీన్ ద్వారా మేడ్చల్ ప్రజలు వీక్షించారు. నగర పరిధిలో 13 రైళ్ల ప్రారంభించగా అందులో భాగంగా మేడ్చల్ రైరులు ప్రారంభించగా ఆ సమయంలో మేడ్చల్ స్టేషన్ నుంచి రైలు ప్రారంభమై కదిలి వెల్లింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహరెడ్డి, కౌన్సిలర్ శివకుమార్, కో ఆప్షన్ సభ్యురాలు గీత, నాయకులు తదితరులు పాల్గొన్నారు. గౌడవెల్లిలో రైలుకు స్వాగతం మేడ్చల్ నుంచి ప్రారంభమైన ఎంఎంటీఎస్ రైలుకు మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలోని రైల్వే స్టేషన్లోఆ గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ స్థానికులతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైలుకు పూజలు నిర్వహించి ప్రయాణికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుర్మిద్ద సత్యనారాయణస్వామి దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాల సేకరణ


విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

**యాచారం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి పురాతన దేవాలయ పునర్నిర్మాణ పనులు మే 5వ తేదీన చేపడుతున్న సందర్భంగా శనివారం గ్రామ పురోహితులు మూరుకుంట్ల రాజేశ్వరశర్మ గ్రామంలో ఇంటింటింటికి తిరుగుతూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణంలో గ్రామస్తులంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బందే మహేందర్రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొని

## ఆత్మీయ సమ్మేళన సభను విజయ వంతం చేయాలి

**కౌడిపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**
నియోజక వర్గంలోని కౌడిపల్లి మండలంకు సంబంధించి ఈ నెల 15వ తేదీన నిర్వహించబోయే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభను విజయ వంతం చేయడానికి అన్ని గ్రామాల నుండి పెద్దఎత్తున కార్యకర్తలను తరలించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్రెడ్డి పేర్కొన్నారు. శని వారం నాడు ఎమ్మెల్యే స్వగృహంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపిటీసి, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సార రామాగౌడు అధ్యక్షతన కొనసాగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. తెలంగాణ రా ష్ట్ర ఏర్పాటు నుండి బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి, అమలు చేసిన ఘనత సిఎం కేసిఆర్దేనని ప్రజలకు నాయకులు తెలియపర్చాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఎదో ఒక్క సంక్షేమ పథం అందించినట్లు ఆయన గుర్తుచేశారు. ముఖ్య నాయకులు ప్రతి గ్రామంలోని ప్రజలకు కళ్యాణ లక్ష్మి, ఫించన్లు, రైతు బంద్, రైతు భీమ తదితర వాటిపై నేడు నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్ర మాలపై అవగహన కల్పించాల్సిన గురుతర బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని ఆయన అన్నారు. ఈ నెల 15వ తేదీన మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ఒ ప్రయివేట్ పంక్షన్ హాల్లో నిర్వహించే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభకు భారీ ఎత్తున కార్యకర్తలు, లబ్దిదారులు, ప్రజలను తరలించి సభను విజయ వంతం చేయడానికి అందరు కంకణ బధులై పని చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి తోపాటు జేడ్పిటీసి కవితా అమర్సింగ్ రాథోడు, ఎంపిపి రాజు నాయక్, మండల కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ హైమద్,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపిటీసిల ఫోరమ్ అధ్యక్షులు గుంజరి ప్రవీణ్కుమార్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చంద్రం కృష్ణాగౌడు, మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మెన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, తునికి ఆలయ చైర్మెన్ తాళ్ల గోపాల్రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంజీవులు, నాయకులు మహిపాల్ రెడ్డి, చిలుముల నర్సింహ్మారెడ్డి, మన్సూర్ అలీ, నాయికోటి లింగం, దుర్గారెడ్డి పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే చిలుముల మదన్రెడ్డి

# మోడీ సభకు తరలివెళ్లిన బిజెపి శ్రేణులు

**ఆమనగల్లు, ఏప్రిల్08, ప్రభాతవార్త:**
దేశ ప్రధామంత్రి నరేంద్రమోడీ హైదరాబాద్ నగరంలో పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఆమనగల్లు మండలం నుండి బీజేపీ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో శనివారం నగరానికి బయలుదేరారు. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రధానమంత్రి బహిరంగసభకు పార్టీ శ్రేణులు స్వచ్ఛంధంగా తరలిరావాలని పిలుపు ఇవ్వడంతో ఆమనగల్లు పట్టణం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్ళారు. సొంత వాహనాలను సమకూర్చుకుని ఉదయమే వేరు వేరు బృందాలుగా హైదరబాద్ తరలివెళ్ళారు. చైర్మన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్ వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ తరలివెళ్ళినవారిలో చైర్మన్ రాంపాల్నాయక్,వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, లండం చంద్రయ్య, జంతుక జానయ్య, శ్రీకాంత్సింగ్, ముక్కెరి వెంకటేష్, బండమీది మహేశ్, వడ్డెరాజు, జెనిగల గిరియాదవ్, జెజ్జాయిల గిరి, అరుకలి కృష్ణయ్య, లండం మల్లేశ్, నాగిళ్ల యాదగిరి, పల్లె శ్రీధర్గౌడ్, గోరటి భరత్కుమార్, పల్లె నారాయణ, సుదర్శన్, ఏలె కృష్ణయ్య, రమేశ్గౌడ్, చెక్కాల సాయి, శ్రీకాంత్ ఉండగా సాకిబండతండా నుండి బీజేపీ సోషల్ మీడియా కన్వినర్ రవిరాథోడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనంలో హైదరాబాద్ తరలివెళ్ళారు. తదితరులు ఉన్నారు.


ఆమనగల్లు నుండి మోడీ బహిరంగసభకు తరలివెళ్ళుతున్న వాహనానికి జెండా ఊపి ప్రారంభిస్తున్న కండె హరిప్రసాద్


సాకిబండతండా నుండి మోడీ సభకు తరలివెళ్ళుతున్న బీజేపీ పార్టీ శ్రేణులు

## ఈస్టర్ సందర్భంగా రన్ ఫర్ జీసస్

**యాచారం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**
యాచారం మండల ఫాస్టర్స్ అండ్ యూత్ కమిటీ సహకారంతో మండలంలోని 24 చర్చిల క్రైస్తవ సోదరులు, ఫాస్టర్లు కలిసి ఈస్టర్ పండుగ సందర్భంగా శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల క్రిస్టఫర్ మాట్లాడుతూ ఏసుప్రభువు లోక పాపములను మోసుకుంటూ దేవుని గొర్రె పిల్లగా తనను తాను తగ్గించుకుని మానవాళి రక్షణ నిమిత్తం తన ప్రాణాన్ని బలిగా అర్పించి మూడవ రోజు తిరిగి లేచిన సందర్భంగా ఈస్టర్డేను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు గొప్ప ప్రాముఖ్యత కలిగిన పండుగగా జరుపుకుంటామని తెలిపారు. దీనినే పునరుత్థాన దినం, ఈస్టర్ పండుగ అని అంటారన్నారు. జోసెఫ్ మాట్లాడుతూ మానవుని వెదకి రక్షించుటకు తన రక్తాన్ని చిందించిన యేసుక్రీస్తు జ్ఞాపికనే గుడ్ఫ్రైడే, ఈస్టర్ పండుగలు అన్నారు. ఈ కార్యక్రమంలో 100 మంది ఫాస్టర్లు, 300 మంది క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో యాచారం క్రిస్టియన్ అసోసియేషన్ నాయకులు క్రిస్టఫర్, సంజీవ, అనిల్, ప్రభాకర్, భాస్కర్, ఇస్రాయేల్, జాన్సన్, ప్రభాకర్, కృష్ణ, సాయిలు, బాలు, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.


రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య

అధికారులు వేధింపులకు గురిచేస్తే..

# పెద్ద ఎత్తున ఉద్యమం

## జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షులు పైడి శ్రీధర్ గుప్త

**కౌడిపల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**
జిల్లా వా ్యప్తంగా గడిచిన ఖరీప్ సిజన్కు సంబంధించి రైతుల నుండి సేకరించిన వడ్లకు బదులుగా బియ్యంను సివిల్ సప్లయికి పంపిణి చేయడంలో జిల్లా వ్యాప్తంగా 160 రైస్ మిల్లర్లకు గాను కేవలం తన మూడు రైస్ మిల్లర్ల విషయంలో అధికారులు వేధింపులకు గురిచేయిస్తే-రైతులతో ఉద్యమం చేయడానికైన వెనుకాడనని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షులు పైడి శ్రీధర్ గుప్త హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతు జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకొని తనకు నెల గడువు కేటాయించి, సివిల్ సల్లయికి అనుమతి ఇచ్చి, టోకెన్లను అందిస్తే తప్పకుండా పభుత్వానికి భాకాయి పడిన ఖరీప్ సిజన్ వరి ధాన్యంను నూర్పిడి చేసి బియ్యంను సరఫరా చేస్తానని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 160 మిల్లర్లు సేకరించిన దాన్యంను అమ్మిన బియ్యంను మాత్రం సివిల్ సప్లయికి బాధ్యతయుతంగా సరఫరా చేస్తుంది నిజమైన, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు చంద్రపాల్ తనపై కక్ష్యపూరితంగా లోనిపోని ఆరోపణలు చేయడం ఎంత వరకు న్యాయమని ఆయన అన్నారు. తాను ఖరీఫ్ సిజన్కు సంబంధించిన బియ్యం సరఫరాకు జమానత్గా రూ. 25 కోట్ల చెక్కును జిల్లా సివిల్ సప్లయి మేనేజర్కు ఇచి ్చనట్లు, త్వరలోనే బాకాయిపడిన బియ్యంను సివిల్ సప్లయికి పంపించిన తర్వాతనే నేను జమానాత్ కింద ఇచ్చిన చెక్కును తిరిగి తీసుకుంటానని ఆయన హామి ఇచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా మూడు రైస్ మిల్లర్లకు తడిసిన, ముక్కిన, మొలకెత్తిన వరి ధాన్యంను రైతుల నుండి సేకరించేందుకు అనుమతి ఇచి ్చనట్లైతే రైతులకు అధికారులు, కలెక్టర్ పరోక్షంగా సహాయం చేసిన వారైతారని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం సివిల్ సప్లయికి బియ్యం సరఫరా చేసే నిమిత్తం రైస్ మిల్లర్లకు వరి ధాన్యంను సేకరించుకోవటానికి అనుమతి ఇచ్చినట్లే, ఈ ఎండకాలం సీజన్లో రైతులు పండించిన వరిధాన్యంను కొనుగోలు చేయడానికి అనుమతి ఇవ్వాలని, అదే ఎఫ్సిఐకి అనుమతి ఇస్తే రైస్మిల్లర్లు వరి ధాన్యంను సేకరించుకోరని ఆయన ఖరాఖండిగా తెల్చి చేప్పారు. ఇప్పటికి దాదాపు 156 రైస్ మిల్లర్లు మూడు సిజన్ల వరి ధాన్యం నూర్పిడి చేసి బియ్యంను సివిల్ సప్లయికి సరఫరా చేయకుండా భాకీ పడి ఉన్న వారిపై ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం ఒక ఎండ కాలంకు సంబంధించిన వరి ధాన్యంను శ్రీ పాద, శివ సాయి, వెంకటేశ ్వర రైస్ మిల్లులు భాకీ ఉండగా అధికారులు కక్ష ్య పూరితంగా అనుమతులు రద్దు చేయడం విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జేసి, సివిల్ సప్లయి మేనేజరులు తనకు నెల గడువు కేటాయించి, సివిల్ గోదాముల నుండి తనకు టోకెన్లు ఇప్పించి తనకు న్యాయం చేయాలని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షులు పైడి శ్రీధర్ గుప్త విజ్ఞప్తి చేశారు.



స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**కొమురవెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్‌గౌడ్ శనివార దర్శించుకొని ప్రత్యేక పూజల చేశారు. అనంతరం స్వామి వారి నిత్య కళ్యాణం, అభిషేకం, పట్నాలు వేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అలయ ఈవో బాలాజీ ఎమ్మెల్యేను సత్కరించారు.

## బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బాధితున్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**తొగుట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బండారుపల్లి గ్రామానికి చెందిన విలేజ్ హెల్పర్ మహేందర్ విద్యుత్ షాక్‌తో ఉస్మానియా అసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకన్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు శనివారం పరామర్శించి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితునికి అర్థిక సహాయం అందించారు. ఉస్మానియా అసుపత్రి డాక్టర్ల బృందంతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సర్పంచ్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న దృశ్యం

**తొగుట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండలంలోని చందాపూర్ శుక్రవారం రాత్రి సర్పంచ్ బొడ్డు నర్సింలు అధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లిం సోదరులకు అల్లా అశీస్సులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, అత్మకమిటీ చైర్మన్ నర్సెట్టి మల్లేశం, ఉప సర్పంచ్ చంద్రం, నాయకులు సుభాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**తొగుట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుడికందుల గ్రామానికి చెందిన బిఅర్ఎస్ సీనియర్ నాయకులు రామారం గోపాల్‌రెడ్డి(44) అకాల మరణం ఎంతో కలిచివేసిందని.. అయన మరణం పార్టీకి తీరని లోటని మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అవేదన వ్యక్తం చేశారు. గుడికందులకు చెందిన గోపాల్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం వేకువ జామున మరణించాడు. సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. బాధిత కుటుంబీకులను పరామర్శించిన వారిలో సర్పంచ్ గంగనిగల్ల మల్లయ్య, మార్కెట్, అత్మకమిటీ డైరెక్టర్లు బాల్‌రెడ్డి, బైరాగౌడ్, నాయకులు నీలంరెడ్డి, గురువారెడ్డి, రమేష్‌గౌడ్,గోరిట గురువారెడ్డి, ఎల్లం, కిష్టాగౌడ్, ఈశ్వర్, పులి యాదయ్య, పాక రాజు, గోపాల్‌రెడ్డి, బైరారెడ్డి, కొల్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**చేర్యాల,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

చేర్యాల శివారు కడవేర్గు గ్రామానికి వెళ్ళె రోడ్డు, రేణుక గార్డేన్ సమీపంలోని పంటపొలాల్లో శనివారం ఒగుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్‌టీం ఆధారంగా వివరాలు సేకరిస్తున్నట్లు అలాగే గుర్తు తెలియన వ్యక్తి శవం కింద కేసు నమోదు చేసి,మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించారు. అనంతరం దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.మృతుని శరీరంపై పూర్తిగా గాయాలు ఉండటంతో హత్యన..లేక.. ఆత్మహత్యన అని పలువురు అనుకుంటున్నారు.

## కొహెడ ఎల్లమ్మ గుడిలో చోరీ



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

**కొహెడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని కొహెడ ఎల్లమ్మ దేవాలయంలో గుడి గేట్ తాళం పగలగొట్టి గుడి లోపలికి వెళ్లి హుండీ పగలగొట్టి నగదును దోచుకెళ్లిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. హుండీలో ఉన్న రూ. 5 వేల నగదు, వెండి వస్తువులను ఎత్తుకెళ్లినట్లు ఎల్లమ్మ గుడి అధ్యక్షులు మునిజ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విషయమై కొహెడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని ఎస్ఐ నరేందర్‌రెడ్డి సంఘట స్థలాన్ని పరిశీలించారని తెలిపారు.

# మోడీ పర్యటనను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



పాత బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

**చేర్యాల,ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి నరేంద్రమోడి హైద్రబాద్ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా చేర్యాల పట్టణ కమిటి ఆధ్వర్యంలో పాత బసాండ్ వద్ద మోడీ గోబ్యాక్ అంటూ ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు వాటాలను కేంద్రంలోని మోడి ప్రభుత్వం నిరకారిస్తుందని వాటిని నిర్లక్ష్యం చేస్తూ వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కమిటి సభ్యులు బండ కింది అరుణ్ కుమార్, పట్టణ నాయకులు పోలోజు శ్రీహరి, రాళ్ళబండి భాస్కర్, కొంగరి శ్రీధర్, ఎర్రబోస్ అశోక్, మేర్గోజు రాంచంద్రం, మంచాల నారాయణ పాల్గొన్నారు.

### సిపిఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను అమలు చేసిన తర్వాతనే ప్రధాన మంత్రి తెలంగాణలో అడుగుపెట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. శనివారం నరేంద్రమోడి హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న హక్కులను మోడి కాలరాస్తున్నారని విమర్శించారు. సిపిఐ జిల్లా సమితి ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్‌మోహన్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, గూడెపు సుదర్శన్, ఆవుశర్ల కృష్ణ, తిగుళ్ళ రాకేష్, తన్నీరు శ్రీనివాస్, లచ్చయ్య, కనకయ్య, సురేంరద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## సింగూరు జలాలు తెచ్చి సిర్గాపూర్‌ను సస్య శ్యామలం చేస్తా: ఎమ్మెల్యే

**సిర్గాపూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** సింగూరు జలాలు తీసుకొచ్చి సిర్గాపూర్ మండలంతో పాటు కల్హేర్ మండలానికి కూడా సస్యశ్యామలం చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సిర్గాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళానికి ముఖ్య అతిథిగా వచ్చేసి ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బిజేపీ, కాంగ్రెస్ పార్టీలకు భారస నాయకులు కార్యకర్తలు గుణపాఠం చెప్పాలని అన్నారు. గత కాంగ్రెష్ ప్రభుత్వంలో సిర్గాపూర్ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్లు, వైద్యం, మంచినీటిసౌకర్యం ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. తమ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. గత పాలకులు దోచుకునుడు, దాచుకునుడు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, పంటకు మద్దతు ధర, రైతు బందు, భీమా, కల్యాణ లక్ష్మి, షాదిముభారక్, ఒకటేమిటి అనేక పథకాలు తీసుకోచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో నల్లవాగు ప్రాజెక్టు మరమ్మతులకై రూ.14 కోట్లు తెచ్చి జేబులు కాంగ్రెస్ నాయకులు నింపుకున్నారే తప్ప చేసింది ఏమి లేద న్నారు. తాము అధికారంలోకి వచ్చాకే నల్లవాగు కుడి ఏడమ కాల్వలను మర మ్మతులు చేసి రెండు పంటలకు నీరందేలా చేశామని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి మోసం చేసిన కాంగ్రెస్ బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మరోసారి తమకు అధికారం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సిర్గాపూర్ ఎంపీపీ అధ్యక్షులు జార మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, వెస్ ఎంపీపీ పరగ్‌బాయి మాధవరావు, మండల పార్టీ అధ్యక్షులు సంజీవరావు, అరుణ్ రాజ్, సర్పంచ్‌లు రవీందర్‌పాటిల్,సంజీవరెడ్డి, సాయాగౌడ్,నాయకులు సందీప్, యాదవరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే ఇంటింటికి సిపిఐ

**- రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్**



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**హుస్నాబాద్‌రూరల్,ఏప్రిల్8,ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టేందుకే ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్ వెల్లడించారు.శనివారం రోజున పట్టణంలోని అణభేరి,సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఈ నెల 14 నుండి మే 14వరకు నిర్వహించనున్న ఇంటింటికి సిపిఐ కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నూతన రేషన్‌కార్డులు ఇవ్వకపోగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమవ్వగా,కేంద్రపభుత్వం నిత్యవసర వస్తూల ధరలు పెంచుతూ పేద ప్రజలపై భారం మోపుతుందని మండిపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించబోతున్నామన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హుస్నాబాద్‌లో రన్‌ఫర్ జీసస్ ర్యాలీ

**హుస్నాబాద్,ఏప్రిల్8,ప్రభాతవార్త**

గుడ్‌ఫ్రైడే,ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ మండల పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో రన్‌ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రవిలు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభువైన ఏసుక్రీస్తుకు జై..లోక రక్షకునికి జై అంటూ నినాదాలు చేశారు.ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా,మల్లెచెట్టు చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగగా పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు పాస్టర్ ప్రకాష్‌రెడ్డి ప్రజలకు ఈస్టర్ శుభాకా ంక్షలు తెలియజేశారు. సంఘం మండల కార్యదర్శి డేవిడ్,నియోజకవర్గ కార్యదర్శి సోలోమన్,పాస్టర్లు మలాకీ, ఇజ్రాయిల్, జాన్సన్,దయాకర్,జాషువా,ఏలియా, సోదరిమనులు పాల్గొన్నారు.



రన్ ప్రారంభిస్తున్న మాజీ ఎంపిపి ఆకుల వెంకట్

## జర్నలిస్టులకు ఈ హెల్త్ కార్డులు ఎంతో ఉపయోగం

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి**

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఈ హెల్త్ కార్డులు ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని ఆమె నివాసంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి చేతుల మీదుగా నర్సాపూర్ మండలానికి చెందిన జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నదని అన్నారు. ఈమేరకు జర్నలిస్టుల కుటుంబాలలో ఎవరికైనా అరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సూరారంలోని నారాయణ హృదయాల ఆసుపత్రిలో జర్నలిస్టులకు, వారి కుటంభ సభ్యులకు రాయితీ పై చికిత్సలు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు..జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆమె తెలిపారు. ఈమేరకు జర్నలిస్టులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పై కూడ ప్రద్ధ వహించాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ బిక్షపతిచారి, కె.శ్రీనివాస్, షణ్ముఖచారి, జె.శ్రీనివాస్, సుధాకర్, శ్రీశైలం, రాజుగౌడ్, కరీమొద్దీన్, రామస్వామి, కిరణ్, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్,యాదగిరి, బాస్కర్, ప్రసాద్‌గౌడ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదానం



జలహనుమాన్ ఆలయంలోవెలిసిన శ్రీజలాంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు అన్నదాతలు సంగారెడ్డికి చెందిన మార్వాడి రాజెందర్ గాయిత్రి దంపతులతో పాటు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలా బిషేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు సంగా రెడ్డికి చెందిన మార్వాడి రాజెందర్ గాయిత్రి దంపతుల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అన్నదాతలు సంగారెడ్డికి చెందిన మార్వాడి రాజెందర్ గాయిత్రి దంపతులు, ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడి సభకు తరలి వెళ్ళిన బిజెపి నాయకులు



ప్రధాన మంత్రి నరేంద్ర మోడి బహిరంగ సభకు తరలి వెళ్తున్న నర్సాపూర్ బిజెపి నాయకులు

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

హైద్రాబాద్ లోనిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడి భారీ భహిరంగ సభకు శనివారం నర్సాపూర్ నుండి నర్సాపూర్ బిజెపి నాయకులు భారీ ఎత్తున తరిలివెళ్ళారు. ఈసందన్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి,నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి ల అధ్వర్యంలో వాహానాల్లో తరిలి వెళ్ళడం జరిగింది. అంతకు మందు నర్సాపూర్ బిజెపి నాయకులందరు పట్టణంలో ర్యాలీగా వాహానాల వద్దకు వెళ్ళారు.బిజెపి నాయకులు, వివిద మండలాల బిజెపి అధ్యక్ష కార్యదర్శులు, వివిద మోర్చాల అధ్యలు భూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జులు తదితరులు బారీ గా తరిలి వెళ్ళారు.బిజెపి పార్టీ ఆదేశాల మేరకు ప్రధాని నరేంద్రమోడి భహిరంగ సభను విజయవంతం చేయడానికి తరిలి వెళ్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నాగరాజు ,వెల్దూర్థి మండల బిజెపి అధ్యక్షులు నర్సింలు, చిలిచెడ్ బిజెపి అధ్యక్షులు దశరథ, వివిద మండలాల ప్రధాన కార్యదర్శులు, వివిద మోర్చాల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జులు, భూత్ కమిటీ అధ్యక్షులు ,నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యక్తలు బారీగా తరిలి వెళ్ళారు.

## నర్సాపూర్ లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలో దోమల బెడద అధికమవుతున్నందున పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.పట్టణంలోని ఏ వార్డులో చూసిన దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఈమేరకు పట్టణంలోని ప్రజలు పలువురు ఈ దోమల నివారణకు మున్సిపల్ శాఖ అధ్వర్యంలో తగిన చర్యలు తీసుకోవాలని అంటున్నారు. కాగా ఈ దోమల వల్ల పట్టణంలోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని దీంతో వారికి జ్వరాలు , ఇతర వ్యాధులు వస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ నాయకులు ముత్యం సుదర్శన్ మాదిగ అవెదన వ్యక్తం చేశారు.ఇప్పటి కైనా మున్సిఫల్ కమీషనర్, అధికారులు స్పందించి పట్టణంలో దోమల పాగింగ్ మిషన్ తో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అదేవిదంగా మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ ను పిచికారి చేయాలని నర్సాపూర్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహాశీల్దార్ శ్రీనివాసచారి

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన తహాశీల్దార్

**శివ్వంపేట, ఏప్రిల్8 ప్రభాతవార్త:**

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా శివ్వంపేట మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని శనివారం స్థానిక తహాశీల్దార్ శ్రీనివాసచారి సందర్శిం చారు. ఈ సందర్భంగా పరీక్షలు జరుగుతున్న తీరుతెన్నులను చీఫ్ సూపరింటిండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షల గురించి తెలుసుకొని సిబ్బందిని అభినందించారు. మండలంలోని చంది, గోమారం, దొంతి, శివ్వంపేట పరీక్షా కేంద్రాలలో పకడ్బంధీగా ప్రభుత్వ ఆదేశాలానుసారం పరీక్షలు నిర్వహిస్తున్నారు. పోలీసుల పహారాతో పాటు సీసీ కెమెరాల నీడలో విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రవికాంత్‌రావు ఆధ్వర్యంలో గట్టి నిఘా వేసి ఉంచారు. నలుగురు చీఫ్ సూపరింటిండెట్లు, నలుగురు డిపార్ట్‌మెంట్ అధికారులు, 32 మంది ఇన్విజిలేటర్లు పదవ తరగతి పరీక్షల విధులు నిర్వహిస్తున్నారు. నాలుగవ రోజు కూడా శివ్వంపేట మండలంలో పదవ తరగతి పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగింది. అదేవిధంగా మండల విద్యాధికారి కె. బుచ్చానాయక్ ప్రతి రోజు పరీక్షా కేంద్రాల నిర్వహణపై సమీక్షలు జరుపుతూ ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు.

## వాహనాదారులు వాహనాలకు నంబర్ ప్లేటు కలిగి ఉండాలి



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

ప్రతి వాహనాదారుడు విధిగా హవానాలకు నంబర్ ప్లేటు కలిగి ఉండాలని ఎస్ఐ గంగరాజు అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో భూంపల్లి ఎస్ఐ గంగరాజు తన సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాహనాలకు నంబర్ ప్లేటు లేకుంటే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగానే వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగు తుం దన్నారు. ఎఎస్ఐలు బిక్క నాయక్, రవీందర్, సిబ్బంది మధు,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ సభకు తరలి వెళ్లిన నాయకులు



మోడీ సభకు తరలి వెళ్తున్న బీజేపీ నాయకులు

**మెదక్ అర్బన్, ఏప్రిల్8 ప్రభాతవార్త:**

హైదరాబాద్ పరేగ్ గ్రౌండ్‌లో జరుగనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెదక్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా నలుమూలల నుండి తరలి వెళ్లారు.జిల్లా ప్రధాన కార్యదర్శులు బానప్పగారి సుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధుసూదన్, మండలాల అధ్యక్షులు నాయిని ప్రసాద్, రంజిత్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, జిల్లా నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహరెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రెండో విడత కింద 47 మంది జర్నలిస్టులకు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల కొరకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇళ్లు నిర్మించుకునేందుకు ఎన్నో నిధులు మంజూరు చేశారని అన్నారు. తహాశీల్దార్ మురళీ, ఆర్.ఐ. మాధవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రుబీనాబేగం నజీబ్, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నా యక్, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహన్, నారాయణఖేడ్ మండల భారస మండల పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్, కంగ్టి మండల భా రస పార్టీ అధ్యక్షులు గంగారామ్, మాజీ మండల పార్టీ నాయకులు ప్రభాకర్, సత్యపాల్‌రెడ్డి, అభిషేక్‌శెట్కార్, నారాయణఖేడ్ నియోజకవర్గ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిల ఆత్మీయ సమ్మేళనానికి తరలిన రెడ్డి సంఘం

**హుస్నాబాద్,ఏప్రిల్8,ప్రభాతవార్త**

రెడ్డి కార్పోరేషన్ సాధన,ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల సాధనకై రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణ కమిటి ఆధ్వర్యంలో శనివారం రోజున సిద్దిపేటలో నిర్వహించిన రెడ్డిల ఆత్మీయ సమ్మేళనానికి హుస్నాబాద్ రెడ్డి సంఘం నాయకులు తరలి వెళ్లారు.వెళ్లిన వారిలో ఆ సంఘం అధ్యక్షులు కమలాకర్‌రెడ్డి,ముప్పిడి రాజిరెడ్డి,అయిలేని మల్లారెడ్డి, కాయిత రవిందర్‌రెడ్డిసుధాకర్‌రెడ్డి,లింగారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఫ్లిప్‌కార్ట్‌లో వ్యాపారి దివస్ ప్రారంభం

కిరాణా సభ్యుల కోసం అన్ని ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్‌లో వ్యాపారి దివస్ ప్రారంభిం చినట్లు ఆ సంస్థ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ఎన్ తెలిపారు. ఆయన విలేకర్లలతో ఆయన మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బి ప్లాట్‌ఫారమ్‌లో తన సభ్యులకు పొదుపు, లాభాలను వేగవంతం చేసే లక్ష్యంతో కంపెనీ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ అయిన వ్యాపారి దివస్‌ను ఏప్రిల్ 3 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు.ఈ క్యాంపెయిన్ అన్నిఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ స్టోర్‌లలో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో వినియోగించుకోవచ్చన్నారు.


హైద్రాబాద్‌లో మోది పాల్గొనే బహిరంగ సభకు తరలివెళుతున్న బిజెపి నాయకులు

## మోదీ సభకు తరలివెళ్లిన బిజెపి నాయకులు

**సదాశివపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని పేరేడ్ గ్రౌండ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోది పాల్గొనే బహిరంగ సభకు పట్టణం నుంచి శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు తెరలివెళ్లారు. ప్రత్యేక వాహనాలతో నాయకులు భారతీయ జనతా పార్టీ, ప్రధాన మంత్రి నరేంద్రమోది, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌లకు అనుకూలంగా నినాదాలు చేస్తూ నాయకులు సభకు తరలివెళ్లారు. బహిరంగ సభకు మండల పార్టీ అధ్యక్షులు అంబదాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గుబ్బ సంతోష్, యువ మోర్చా అధ్యక్షులు సిహెచ్ రవిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

## టిబి వ్యాధిపై అవగాహన ఉండాలి


టిబి వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** టిబి వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సర్పంచి తోట సత్తమ్మ అన్నారు. మండల పరిధి సంగాయపల్లి గ్రామంలో టీబి వ్యాధిపై శనివారం వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. సర్పంచి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, ఛాతిలో నోప్పి,జ్వరం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే అశ్రద్ద వహించకుండా టీబీ పరిక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ అయితే సంబంధిత రోగులకు ఉచితంగా టీబీ మందులు పంపిణి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న

**హుస్నాబాద్,ఏప్రిల్8,ప్రభాతవార్త**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.శనివారం రోజున హుస్నాబాద్ పట్టణం లోని నవ భారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్,గంగవేని రవి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,క్రీడల ద్వార మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. అనంతరం క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ విభాగాల్లో నిర్వహించిన క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.పాఠశాల డైరెక్టర్లు గంగవేని రాజు,వేల్పుల శ్రీనివాస్,ప్రిన్సిపాల్ వినీష్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సీసీరోడ్లు,మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

**హుస్నాబాద్‌టౌన్,ఏప్రిల్8,ప్రభాతవార్త**

పట్టణంలోని 5వ వార్డులో శనివారం రోజున మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న టియూఎఫ్‌ఐడిసి నిధుల నుండి మంజూరైన రూ 20లక్షలతో వార్డులోని మురుగు కాలువలతో పాటు సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డి, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపి సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో నిరుపేదలకు మేలు


తిమ్మారెడ్డిపల్లిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందిస్తున్న దృశ్యం

**కొండపాక, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ అన్నారు. శనివారం తిమ్మారెడ్డిపల్లిలో గాండ్ల కనకసేనకు రూ॥ 45 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సర ్పంచ్ మల్లమారి రవీందర్‌తో కలిసి అందించారు. ఈ సందర్భంగా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్న సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీష్ రావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్పోరేట్ అసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయిచుకున్న వారిని అదుకోవడానికి సీఎంఆర్‌ఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యులు సున్నం భాస్కర్, మాజీ సర్పంచ్ బాలబ్రహ్మం, సోషల్ మీడియా అధ్యక్షుడు పాతకోటి లింగం, వార్డు సభ్యులు సాదుపల్లి కనకసేన, మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్, బిఆర్‌ఎస్‌కో ఆర్డినేటర్ పిట్ల దర్గయ్య, ఎస్‌ఎంసి చైర్మన్ బాల్‌రాజు, నాయకులు పిట్ల రాజు, కనకయ్య, బొద్దుల మధు, పాశం నర్సింలు, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞాపూర్‌లో హోమియోపతి వైద్య శిబిరం

**గజ్వేల్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):** గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో గల ఎసిపి కార్యాలయం ఆవరణలో శనివారం 4వ వార్డు కౌన్సిలర్ పంబాల అర్చనశివకుమార్ ఆధ్వర్యంలో హంస హోమియోపతి మెడికల్ సైన్స్ కళాశాల వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాళ్ళు, చేతులు, కీళ్ళ నొప్పులు ఉన్న వారికి ఉచితంగా వైద్యం నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అవసరమైన వారికి భద్ర డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఉచితంగా ఎక్స్‌రే తీయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, గజ్వేల్ ఎసిపి రమేష్, 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య, 1వ వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు తదితరులు పాల్గొన్నారు.


పోషణ పక్వాడ్ నిర్వహిస్తున్న దృశ్యం

## ఎన్కెపల్లిలో ఘనంగా పోషణ పక్వాడ్

**-బాలింతలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన**

**పాపన్నపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మండలంలని ఎన్కేపల్లి గ్రామంలో శనివారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన బాలింత స్త్రీలకు సామూహికంగా శ్రీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. చిరుధ్యానాలతో కూడిన వంటకాలను, ఆకు కూరలు, పండ్లను నిత్యం భోజనంలో భాగంగా చేసుకుని భుజించాలని, అప్పుడే ఆరోగ్యం తమ అదుపులో ఉంటుందని గ్రామ సర్పంచ్ మల్లేశం సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు వీరకుమార్, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలలు, చిన్నారుల మాతృమూర్తులు, అంగన్‌వాటి టీచర్ పి సుమలత, ఎఎన్‌ఎం స్వప్న, ఆశా వర్కర్ వినోద, సహాయకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ వీవోఏల సమ్మెను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్

**పటాన్‌చెరు, ఏప్రిల్8 ప్రభాతవార్త:**

ఐకేపీ వీవోఏల సమస్యల పరిష్కారం కోసం జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని శ్రామిక భవన్‌లో జరిగిన ఐకేపీ వీవోఏల సమావేశంలో వారు మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో గ్రామ సమాఖ్యలు, ఇతర పనులు, ఆన్‌లైన్ పనులు చేస్తున్నారని, వీరికి కేవలం రూ. 3,900 వేతనం మాత్రమే ఇస్తున్నారని అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. వీరి కుటుంబాలను ఆదుకోవాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు. అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ పనులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష, మాధవి, నీలవేణి, పద్మ, రాధ, కల్పన, కృష్ణవేణి, బుచ్చమ్మ, సరిత, సత్యనారాయణ ఇతరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో పోచమ్మకు ఘనంగా బోనాల ఊరేగింపు


పోచమ్మకు బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం, ఏప్రిల్8 ప్రభాతవార్త:**

అల్లాదుర్గంలోని పోచమ్మ దేవతకు శనివారం ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ నిర్వహించారు. అల్లాదుర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో తమ తమ ఇండ్ల నుండి బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బోనాలను తీసుకొచ్చి పోచమ్మ దేవతకు గోవిందా.. గోవిందా అంటూ నామ స్మరణతో అల్లాదుర్గం పట్టణం మారుమ్రోగింది. ఈ బోనాల వెంట స్థానిక ప్రజలతో పాటు వారి బంధువులు తరలి రావడంతో భారీ ఎత్తున ప్రజలు ఆలయానికి చేరుకున్నా రు. ఆలయం చుట్టూరా 5 సార్లు బోనాలతో ప్రదిక్షిణలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. అలాగూ నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాలను తిలికించేందుకు వచ్చిన భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బోనాల ముందు డప్పు వాయిద్యాలు, శివసత్తుల నృత్యాలతో ఈ ప్రాంతమంతా పోచమ్మ దేవతకు గోవిందా.. గోవిందా అంటూ మారుమ్రోగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

## నేడు బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**-బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్**

**కొల్చారం, ఏప్రిల్8 ప్రభాతవార్త:**

నేడు ఆదివారం ఉదయం 11.00 గంటలకు మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి లోని హనుమమ్మ గార్డెన్స్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. కావున మండల ఎంపీపీ, జెడ్పీటీసీ, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యుత్ బిల్లు చూసి షాక్ గుర్రైన దుకాణం యజమాని

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హైదారాబాద్ రోడ్డులో గల బట్టల దుకాణంలో ప్రతి నెలా 150 నుంచి 180 యూనిట్లకు గానూ రూ.1500 నుంచి రూ.2 వేల వరకూ బిల్లు వచ్చేది అని దుకాణం యజమాని బాలకృష్ణ తెలిపారు. కానీ మార్చి నెల 24 రోజులకు 8169 యూనిట్లు వినియోగించినట్లు రూ.90 వేల కరెంటు బిల్లు వేశారు. దీంతో దుకాణం యజమాని బాలకృష్ణ బిల్లును చూసి ఒక్కసారి షాక్ గురియ్యారు. వెంటనే విద్యుత్ అధికారుల వద్దకు వెళ్లి ప్రశ్నించగా టెక్నికల్ సమస్యతో బిల్లు వచ్చి ఉండొచ్చు సమస్యను పరిష్కారిస్తామని చెప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ యువతి మృతి

**మర్కుక్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):**

మర్కుక్ మండలకేంద్రానికి చెందిన నీలం బిక్షపతి కూతురు నీలం సౌమ్య(19) గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బిఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సాయిని మహేష్‌లు మృతురాలి తల్లిదండ్రులను పరామర్శించి రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. సౌమ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో స్థానిక ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, పాఠశాల ఎస్‌ఎంసి చైర్మన్ ఏగొండ, బిఆర్‌ఎస్ నాయకులు స్వామి, వెంకటేష్, రాములు, కరుణాకర్, హరిశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభిస్ను ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్

## వెంకటాపూర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

**సదాశివపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సంగారెడ్డి శాసన సభ్యులు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి) సహకారంతో 9 లక్షల ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులను ఎంపిటిసి సభ్యులు ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, ఉప సర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు జి నరేందర్, ఏ నవీన్ కుమార్, ప్రేమానందం, పి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్థులు నరేష్ గౌడ్, చిలువరి వెంకటేశం, డి పోచన్న, జి లక్ష్మణ్, కే హరికాంత్, డి నర్సింలు, కే యదగిరి, బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి ఈస్టర్ సండే శుభాకాంక్షలు

**న్యాల్‌కల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న భాస్కర్ మండల ప్రజలకు ఈస్టర్ సండే శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 9వ తారీఖున మండలంలోని ఆయా గ్రామాల్లో క్రైస్తవులు ఈస్టర్ సండేను ఘనంగా జరుపుకుంటూ ఉంటారని, మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, అధికారులకు భర్త బోడ భాస్కర్‌తో కలిసి జడ్పీటిసి సభ్యురాలు బోడ స్వప్న శుభాకాంక్షలు తెలిపారు. ఈస్టర్ సండేను ఘనంగా జరుపుకోవాలని స్వప్న సూచించారు.

## ఇందిర నగర్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


ఇందిర నగర్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను తిలకిస్తున్న ప్రముఖులు

**రామచంద్రాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మండలంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిర నగర్‌లో శనివారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఎన్‌ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ సహకారంతో ఈ నెల 8వ తేదీ నుంచి 14వ తారీఖు వరకు టోర్ని నిర్వహిస్తున్నామని ఎన్‌ఎంఆర్ సభ్యులు తల్లారి మధు తెలిపారు. టోర్నమెంట్‌లో 34 జట్లు తలపడుతున్నాయన్నారు. ఈ నెల 14న టోర్ని ఫైనల్ మ్యాచ్ ఉంటుందని, అదే రోజు టోర్ని విజేత జట్టుకు బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు. టోర్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాయకోటి కృష్ణ, వడ్డే నరసింహులు, రాజిరెడ్డి, ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు తలారి మదు, కురుమ పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన రన్ ఫర్ జీసస్


రన్‌ఫర్ జీసస్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సండే పర్వదినాలను పురస్కరించుకుని శనివారం పట్టణంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. పట్టణంలోని ఎంఆర్‌హెచ్‌ఎస్ సెంట్రల్ చర్చ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని జాతీయ రహదారి గుండా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుని అంబేద్కర్‌కు నివాళులు అర్పించి తిరిగి సెంట్రల్ చర్చ్‌కు ర్యాలీ చేరుకుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, టిపిసిసి సభ్యులు వై నరోత్తం, డిఎస్ జాన్‌వెస్లీ, సంఘం కాపర్లు, క్రైస్తవులు, యువజన సంఘాల సభ్యులు, నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని ఆయా గ్రామాల నుంచి క్రైస్తవులు చేరుకుని ర్యాలీలో ఆనందోత్సవాలతో పాల్గొన్నారు. పట్టణంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ ప్రశాంతంగా సాగేలా డిఎస్‌పి రఘు, సిఐ తోట భూపతి, ఎస్ఐ శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## సన్మానం అందుకున్న గిరిజన విద్యార్థిని


ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థినిని సన్మానిస్తున్న తండా వాసులు

**కంగ్టి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** మారుమూల గ్రామంలో జన్మించి ఉన్న విద్య ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన గిరిజన విద్యార్థిని తండా వాసులు ఘనంగా సన్మానించారు. మండలంలోని ముకుంద్ నాయక్ తండాకు చెందిన ఉపాధ్యాయులు కిషన్ కుమార్తె రాథోడ్ మినీత ఇటీవల ఎంబిబిఎస్‌లో విద్యను అందుకునేందుకు అర్హత సాధించింది. తండాకు చెందిన విద్యార్థులు డాక్టర్ కాబోతుందన్న ఆనందంలో తండా సర్పంచ్ సురుఏఖ వెంకట్ రాథోడ్ విద్యార్థినికి 10వేల రూపాయల నగదు బహుమతిని అందించి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తండాలోని ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అందుకునేందుకు క్రమశిక్షణతో విద్యను ఆందుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్, తండా వాసులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలి

**మర్కుక్, ఏప్రిల్ 8 (ప్రభాతవార్త):**

అణగారిన వర్గాలను చైతన్యం చేయడానికి మర్కుక్ మండల పర్యటనకు హైద్రాబాద్ నుండి వచ్చిన అంజన్నముదిరాజ్‌కు శనివారం ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ లింగ సత్యనారాయణముదిరాజ్ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 72 ఏళ్ళ వయసులో జాతి చైతన్యం చేయడానికి అణగారిన వర్గాల అభివృద్ధి గురించి మాట్లాడడానికి వచ్చిన నాయకుడు అంజన్న వివిధ సంఘాల నాయకులు వారి సొంత ప్రయోజనాల గురించి కాకుండా జాతి చైతన్యం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఏ సంఘమైతే సొంత ప్రయోజనాల గురించి ఆలోచిస్తదో ఆ సంఘం అపకీర్తిని మూటకట్టుకుంటదని అన్నారు. ఇంత పెద్ద జనాభా కలిగిన మన రాష్ట్ర ప్రజలను ముందుకు నడపడానికి మూడు సంఘాలు ఏకం కావాలని ముదిరాజ్ సంఘం పెద్దలను కోరండం జరిగిందని తెలిపారు.


అంజన్నముదిరాజ్‌ను సన్మానిస్తున్న సత్యనారాయణముదిరాజ్


ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## ఘనంగా జీసస్ ఫర్ రన్ ద్విచక్ర వాహన ర్యాలీ

**పటాన్‌చెరు, ఏప్రిల్8 ప్రభాతవార్త:**

ఏసు క్రీస్తు బోధనలు విశ్వ మానక సమానత్వానిక దోహదం చేశాయని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ద్విచక్ర వాహన ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెలేనయ గూడెం మహిపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, అనురాగం, ఆప్యాయతలతో మెలగాలని, క్రీస్తు తన బోధనల ద్వారా విశ్వ వ్యాప్తంగా ప్రచారం చేశారని తెలిపారు. క్రిస్టియన్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో నూతన చర్చిల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, వివిధ క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి జాతరకు విరాళం అందజేత

**- చిట్కుల్ సర్పంచ్ నీలం మధు**


జాతర ఉత్సవాలకు విరాళం అందజేస్తున్న నీలం మధు అనుచరులు

**గుమ్మడిదల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండల కేంద్రంలో ఈనెల 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీమల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి మల్లికార్జునస్వామి దేవాలయ యాదవ సంఘం గుమ్మడిదల వారికి ఉత్సవాల కోసం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధును సంప్రదించగా తక్షణమే స్పందించి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు గ్యరాల మల్లేష్, గ్రామ అధ్యక్షులు నరసింహులు ద్వారా లక్ష రూపాయలను ఆలయ కమిటీ నిర్వాహకులకు శనివారం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్యారల మల్లేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్కరికి ఎలాంటి అవసరం ఉన్నా అలాగే గుడి గోపురాల నిర్మాణం కోసం సొంత నిధులను వేచించి విరాళం రూపకంగా సహాయం చేస్తున్నారన్నారు. భక్తులను ప్రజలను దేవుడు చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల సత్తయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, గొల్ల కృష్ణ, గోపాల్, తుడుం శ్రీనివాస్, యాదవరెడ్డి, వీరేష్, చింతల వీరేష్, ఎన్‌ఎంఆర్ యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి వస్త్రాలు అందజేత


పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేస్తున్న సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్

**గుమ్మడిదల, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

జన హృదయ నేత దోమడుగు సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్ పుట్టిన రోజును పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అభిశెట్టి రాజశేఖర్ వారి స్వంత డబ్బులతో దోమడుగు గ్రామపంచాయతీ 17 మంది సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ స్వరూప రామ్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు నవీన్‌రెడ్డి, లింగం, జి.రాజు, భద్రయ్య, కోఆప్షన్ సభ్యులు కృష్ణారెడ్డి, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షులు మురళి, యూత్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, నాయకులు యాదగిరి, రమేష్‌గౌడ్, ఆర్.శేఖర్, ఏ.శ్రీనివాస్, ఆర్.ప్రభాకర్, సుదర్శన్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు చేపలు పట్టడంలో శిక్షణ


చేపలు పట్టడం ముదిరాజ్‌లకు శిక్షణనిస్తున్న అధికారులు

**కొండపాక, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**

బందారం గ్రామానికి చెందిన 56 మంది ముదిరాజ్ కుల సంఘం సభ్యులకు నూతనంగా మత్స్యశాఖ సభ్యత్వంకై శనివారం గజ్వేల్ డివిజన్ మత్స్యశాఖ అధికారి వి. శ్రీనివాస్‌రెడ్డి, ఫిషరీస్ ఇన్స్‌స్పెక్టర్ సురేష్ బందారంలోని ఊరు చెరువులో చేపలు పట్టడంలో నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. మత్స్యశాఖ నైపుణ్య పరీక్షల్లో భాగంగా సభ్యులకు చెరువులో ఈదడం, వలలు అల్లడం, తెప్పపై వెళ్లడం, వల విసరడం, చేపలు పటే ఐదు రకాల పరీక్షలను అధికారులు నిర్వహించారు. మత్స్యశాఖలో సభ్యత్వం ఉంటేనే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని తెలిపారు. సభ్యత్వం లేని మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోతవాలని కోరారు. కార్యక్రమంలో రైతు బందు సమితి మండల కో ఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నీల వెంకటేష్, మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు నీల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి నీల బ్రహ్మం, కోశాధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.